## దేవుడి బాధ్యత



వాళ్లు ఏ మతానికి చెందిన వారైనా దయ్యాల నుంచి రక్షించే బాధ్యతను దేవుడు తీసుకుంటాడని నమ్ముతారు. ఆయుష్షు తీరకుండానే చనిపోయిన వారి ఆత్మలు దయ్యం రూపంలో తిరుగుతా యనే అభిప్రాయం ఉంది. హిందూ పురా ణాల ప్రకారం ఎవరైనా చనిపోతే ఒక ఏడాదిపాటు వారి ఆత్మ ఘోషిస్తూనే ఉంటుందని నమ్ముతారు. బైబిల్‌లో దయ్యాన్ని సాతాను, లూసిఫర్‌గా వ్యవ హరిస్తారు. లూసిఫర్ అనే దేవత.. దేవుడి సన్నిధిలో ఉంటూ దూతలకు అధికా రిగా ఉండేది. దేవుడి తర్వాత అందరూ తననే గౌరవిస్తారనే అహం దానికి తలకెె క్కుతుంది. దాంతో దానిని దేవుడు పాతాళానికి తోసివేశాడనే కథ ప్రచారంలో ఉంది. ఇస్లాం మతంలోనూ దయ్యాలపైన నమ్మకాలు ఉన్నాయి. సైతాను రెండు కొమ్ముల మధ్య నుంచి సూర్యుడు ఉదయిస్తాడు. నమాజు చేసేవాని ముందు నడి చేవాడు దయ్యం లాంటివాడు అన్న ప్రస్తావనలు మనకు కనిపిస్తాయి.

**దయ్యాలు కనబడటానికి ఒంటరితనం కూడా కొంత కారణ మవుతుంది. ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ నగరంలో కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఈ రకమైన ఫిర్యాదులు వచ్చాయి. అలాగే న్యూయార్క్‌లోనూ అలాంటి వాతావరణమే కనిపించింది. అలా ఎందుకని సైకాలజిస్టులను 'న్యూయర్క్ టైమ్స్' వివరణ కోరింది. దీనికి విపత్తు వల్ల ఏర్పడిన ఒత్తిడి, ఒంటరితనమే కారణమని అమెరికాకు చెందిన ప్రముఖ మనస్తత్వ నిపుణుడు ప్రొఫెసర్ కుర్త్ గేరీ చెప్పుకొచ్చారు.**



### వారసత్వ లక్షణాల వల్లే..

హారర్ చిత్రాలను మనం బాగా ఇష్టపడటానికి వెనక సామాజిక, మానసిక కారణాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మన పూర్వీకులు ఇతర జంతువులకు ఆహారం కాకుండా ఉండేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండేవాళ్లు. వాళ్ల పర్యవేక్షణ వ్యవస్థ నిశితంగా ఉండేది. ఈ భయానక చిత్రాలు చూస్తున్నప్పుడు మన స్పందన ఇలాగే ఉంటుందని హారర్ స్కాలర్ మాథిస్ క్లాజన్ చెబుతున్నారు. నిజజీవితంలో అలాంటి సందర్భం ఎదురైతే ఎలా వ్యవహరిస్తామో, సినిమా చూస్తున్నప్పుడు అదే రకమైన భావోద్వేగాలను ప్రదర్శిస్తా మట. ఆందోళన కలిగించే సందర్భాలను ఎదుర్కోవటానికి అవ సరమైన సన్నద్ధత దీనివల్ల లభిస్తుందని చెబుతున్నారు. మానవ జీవితంలో చీకటి కోణాలపై ఉండే ఆసక్తి కూడా ఇందుకు కొంత కారణమని నిపుణులు చెబుతున్నారు.

## హాంటెడ్ ప్లేసెస్.. దయ్యాల నెలవులు



**దయ్యాలు తిరుగుతున్నాయనే ప్రచారంతో ప్రజలు కొన్ని ప్రాంతాలను సందర్శించటానికి భయపడతారు. అలాంటి ప్రదేశాలను హాంటెడ్ ప్లేసెస్ అని పిలుస్తారు. వాటిలో కొన్ని...**

### చాంగీ బీచ్: సింగపూర్

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో సైన్యం ఊచకోతకు గురైన ప్రదేశం. ఇప్పటికీ అక్కడ ఇసుక మీద రక్తపు చారికలు కనిపిస్తాయని, ఆ ప్రాంతాన్ని సందర్శించే వారికి సైనికుల రోదనలు వినిపిస్తాయని చెప్పుకొంటారు.

### మాంటె క్రిస్టో హోమ్‌స్టెడ్: ఆస్ట్రేలియా

న్యూసౌత్‌వేల్స్‌లోని జూనీ పట్టణంలో విక్టోరియా కాలం నాటి గృహంలో నాలుగు మరణాలు సంభవించాయి. అయితే వాళ్లు ఆ ప్రదేశాన్ని వదలలేదని ప్రచారంలో ఉంది. దయ్యాలు ఉన్నాయా అని తెలుసుకోవాలనే ఆరాటం ఉన్నవాళ్లు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. అక్కడికి వెళ్లి వచ్చిన వాళ్లు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

### కెల్లీ కేజల్: మలేషియా

మలేషియాలోని ఐపో నగరానికి దగ్గరలో ఉన్న ఈ గృహంలో అద్భుత మైన శిల్పసంపద కనిపిస్తుందని అంటారు. ఈ ఇంటికి భూ గృహం కూడా ఉంది. ఆ ఇంటి యజమాని విలియం కెల్లీ స్మిత్, ఆయన ముద్దుల చిన్నకూతురుతోపాటు మొత్తం నాలుగు దయ్యాలు అక్కడ తిరుగుతున్నా యనే ప్రచారం ఉంది.

### వల్కన్ హోటల్: న్యూజిలాండ్

ఒటాగోలోని సెయింట్ బాతన్స్‌లో ఉన్న ఈ హోటల్లో వ్యభిచార వృత్తిలో ఉన్న మహిళ హత్యకు గురైంది. అప్పటినుంచి ఆమె ఆత్మ అక్కడే తిరుగుతు న్నదనే ప్రచారం ఉంది. ఈ హోటల్‌కి వచ్చిన మగ అతిథులను రాత్రి సమ యంలో వేధించిందని చెప్పుకొంటారు.

### నామ్ కూ టెర్రస్: హాంకాంగ్

గతంలో సైనిక వ్యభిచార గృహంగా ఉండేది. అప్పట్లో అనేకమంది మహి ళలు బాధితులుగా మారారు. తర్వాత రోజుల్లో వాళ్లు ఇక్కడికి వచ్చేవాళ్లను పీడిస్తున్నారని చెప్పుకొంటారు. ప్రస్తుతం ఈ భవనాన్ని వదిలిపెట్టేశారు. పొర పాటున ఇక్కడికి వచ్చి చిక్కుకుపోయిన స్కూలు విద్యార్థినులు కొందరికి తర్వాత మానసిక చికిత్స చేసే వారు కోలుకోకపోవటంతో దానికి భయానక ప్రదేశం అన్న పేరు స్థిరపడిపోయింది.